TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

సంచిక: 20 | సంపుటి: 03 | ఎడిటర్: సీతార్ల సురేష్ | ఆదివారం 6 ఏప్రిల్ 2025 | పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

## ప్రధాన రక్షణ ఒప్పందంపై భారత్, లంక సంతకాలు

**మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని వివరించిన ప్రధాని మోడీ**

**జనం వెలుగు, కొలంబో ఏప్రిల్ 5:–** భారత్, శ్రీలంక ప్రప్రథమంగా ఆశావహ రక్షణ సహకార ఒప్పందంపై శనివారం సంతకాలు చేశాయి. మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. రెండు దేశాల భద్రత పరస్పరం ముడిపడి ఉన్నదని, పరస్పర ఆధారితం అని మోడీ స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె మధ్య విస్తృత చర్చల దరిమిలా రెండు దేశాలు సంతకం చేసిన ఏడు కీలక ఒప్పందాల్లో రక్షణ ఒప్పందం ఒకటి.



వ్యూహాత్మక సంబంధాల పెంపుదలకు దోహదం చేసేదిగా భావిస్తున్న రక్షణ ఒప్పందం ఆ ద్వీప దేశంలో భారత శాంతి పరిరక్షక దళం (ఐపికెఎఫ్) జోక్యం చేసుకున్న సుమారు నాలుగు దశాబ్దాల తరువాత చోటు చేసుకున్నది. 'మా భద్రత ప్రయోజనాలు ఒకేవిధమైనవని మేము భావిస్తుంటాం.

2 లో

## తెలంగాణ కొత్త సిఎస్ గా కె.రామకృష్ణారావు



**జనం వెలుగు, హైదరాబాద్:–** రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది, 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, 2021 జనవరి నుంచి సిఎస్ గా వ్యవహరిస్తున్నారు. ఆమె పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది ఈ నేపథ్యంలోనే తదుపరి సిఎస్ గా కె. రామకృష్ణారావు, పేరును ఖరారు చేసినట్లు సమాచారం. 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్ కానున్నారు.

2 లో

## సీతమ్మ వారికి 'బంగారు' చీర



**జనం వెలుగు, హైదరాబాద్:–** సిరిసిల్లకు చెందిన చేనేత కార్మికుడు హరిప్రసాద్ శ్రీ రామనవమి సందర్భంగా పట్టు వస్త్రాలను నేసాడు. పది రోజుల పాటు శ్రమించి పట్టుచీరపై భద్రాద్రి ఆలయ మూలవిరాట్ను నేసాడు. చీరపై 'శ్రీరామ రామ రామేతి..' శ్లోకాన్ని 51 సార్లు వచ్చేలా నేసాడు. ఒక గ్రాము గోల్డ్ జరీ పట్టుతో నేసిన ఈ ఏడు గజాల చీర బరువు 800 గ్రాములు. ఏటా సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు నేసే అవకాశం సిరిసిల్ల నేతన్నలకు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి చేనేత కార్మికుడు విజ్ఞప్తి చేసాడు.

## తెల్ల రేషన్ కార్డు లబ్దిదారుల ఇంట్లో భోజనం చేసిన ఎమ్మెల్యే



**జనం వెలుగు, నల్లగొండ:–** నకిరేకల్ మండల కేంద్రంలో లక్ష్మమ్మ అనే తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఇంట్లో ఎమ్మెల్యే వేముల వీరేశం. సన్న బియ్యం అన్నం తిన్నారు. ఎమ్మెల్యేకి రేషన్ బియ్యాన్ని వండి అన్నం వడ్డించిన లక్ష్మమ్మ, భోజనంలో గోంగూర పచ్చడి, పప్పు, పచ్చిపులుసు, మజ్జిగ ఏర్పాటు చేసింది. ఎమ్మెల్యే గోంగూర పచ్చడి అడిగి మరి వేయించుకున్నారు. తన ఇంట్లో ఎమ్మెల్యే అన్నం తినడంతో లక్ష్మమ్మ కుటుంబం సంతోషం వ్యక్తం చేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్ష్మమ్మకి రేషన్ కార్డు ద్వారా 24 కిలోల సన్న బియ్యం వచ్చాయి. సన్న బియ్యం అన్నం చాలా బాగా ఉంది. ఆప్యాయంగా పిలిచి భోజనం పెట్టిన లక్షణమ్మ కుటుంబానికి అండగా ఉంటాను. పరిస్థితిని గమనించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను సాంక్షన్ చేశాను, నకిరేకల్ లో మొట్టమొదటి ఇల్లు లక్ష్మమ్మ కుటుంబానికి ఇస్తున్నానని అన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**జనం వెలుగు, నిజామాబాద్, ఏప్రిల్ 05 :** భారత మాజీ ఉపప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేడ్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేడ్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. మహనీయుల గొప్పతనాన్ని, వారు చేసిన కృషిని భావితరాలకు తెలియజేస్తూ, వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రభుత్వం అధికారకంగా నిర్వహిస్తున్న జయంతి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్, జగ్జీవన్ రామ్, ఫూలే వంటి మహనీయుల కృషి ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి, నేడు మనమంతా గౌరవప్రదమైన స్థితిలో జీవనాలు వెళ్లదీస్తున్నామని కలెక్టర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించారని, తాను చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. మహనీయుల గురించి తెలుసుకొని, వారి అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు 5800 యూనిట్లు కేటాయించారని అన్నారు. అర్హులైన ఎస్సీ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని దళిత సంఘాల ప్రతినిధులకు సూచించారు. తద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా, మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం



అంకిత భావంతో కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తేవాలని సూచించారు. దళిత సంఘాలు ఆత్మ గౌరవానికి ప్రతీకగా భావిస్తున్న పాత అంబేడ్కర్ భవనం మరమ్మతులకు వారం రోజుల్లోనే రూ. 5 లక్షల నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం జయంతి నాటికి ఈ భవనాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునీకరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు.

జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# తెలంగాణ కొత్త సిఎస్ గా కె.రామకృష్ణారావు?

రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది, 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, 2021 జనవరి నుంచి సి ఎస్ గా వ్యవహరిస్తున్నారు. ఆమె పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది ఈ నేపథ్యంలోనే తదుపరి సిఎస్ గా కె. రామకృష్ణారావు, పేరును ఖరారు చేసినట్లు సమాచారం. 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు. రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్ కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్‌ల్లో శశాంక్గోయల్ తరువాత సీనియర్‌గా రామకృష్ణారావు ఉన్నారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు



నడిపించడంలో ఆయన కున్న అనుభవం తొడ్పడు తుందని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆయనను సీఎస్‌గా నియమించాలనే ఆలోచన చేసినట్లుగా సమాచారం. రామకృష్ణారావు గతంలో నల్గొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుత సీఎస్శాంతి కుమారి, తన సర్వీసుకు వీఆర్ఎస్ తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది. ఆమె వీఆర్ఎస్నిర్ణయాన్ని వచ్చేవారం ప్రకటించనున్నట్లుగా సమాచారం. దీంతో కొత్త సీఎస్‌గా కె. రామకృష్ణారావును నియమించేందుకు ప్రభు త్వం నిర్ణయించి నట్లుగా సమాచారం.

వాస్తవంగా శాంతి కుమారి ఈనెలఖరున పదవీ విరమణ చేయనున్నారు. అంత కంటే ముందుగానే ఆమె వీఆర్ఎస్ తీసుకోవాలని ఆలోచన చేస్తున్న ట్లుగా తెలిసింది. వీఆర్ఎస్ తరువాత శాంతి కుమారి ని చీఫ్ఇన్ఫర్మేషన్కమిషనర్‌గా నియమించ నున్నట్లుగా సమాచారం. ఆమె నియామకం ఇప్పటికే ఖరారు అయిందని, కేవలం అధికారిక ప్రక్రియ మాత్రమే జరగాల్సి ఉందని తెలి సింది. వచ్చే వారం సమాచార కమిషనర్‌లకు సంబంధించిన నియామక సమావేశం జరగనున్నట్లు గా తెలిసింది. సీఎం రేవంత్రెడ్డి అధ్యక్ష తన జరిగే సమావేశంలో ఆమెతో పాటు మరికొందరు సమాచార కమిషనర్ లుగా నియమించనున్నట్లుగా తెలిసింది.

# ప్రధాన రక్షణ ఒప్పందంపై భారత్, లంక సంతకాలు

**మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని వివరించిన ప్రధాని మోడీ**

భారత్, శ్రీలంక ప్రప్రథమంగా ఆశావహ రక్షణ సహకార ఒప్పందంపై శనివారం సంతకాలు చేశాయి. మరింతగా ద్వైపాక్షిక సహకారానికి విస్తృత వ్యూహపత్రాన్ని ప్రధాని నరేంద్ర మోడీ వివరించారు. రెండు దేశాల భద్రత పరస్పరం ముడిపడి ఉన్నదని, పరస్పర ఆధారితం అని మోడీ స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకె మధ్య విస్తృత చర్చల దరిమిలా రెండు దేశాలు సంతకం చేసిన ఏడు కీలక ఒప్పందాల్లో రక్షణ ఒప్పందం ఒకటి. వ్యూహాత్మక సంబంధాల పెంపుదలకు దోహదం చేసేదిగా భావిస్తున్న రక్షణ ఒప్పందం ఆ ద్వీప దేశంలో భారత శాంతి పరిరక్షక దళం (ఐపికెఎఫ్) జోక్యం చేసుకున్న సుమారు నాలుగు దశాబ్దాల తరువాత చోటు చేసుకున్నది. 'మా భద్రత ప్రయోజనాలు ఒకేవిధమైనవని మేము భావిస్తుంటాం. రెండు దేశాల భద్రత ఒకదానితో ఒకటి ముడిపడినది, పరస్పర ఆధారితమైనది' అని మోడీ తన మీడియా ప్రకటనలో తెలియజేశారు. 'భారత ప్రయోజనాల పట్ల అధ్యక్షుడు దిసనాయకె సున్నితత్వానికి ఆయనకు కృతజ్ఞుడిని. రక్షణ సహకారంలో ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకోవడాన్ని



మేము స్వాగతిస్తున్నాం' అని ఆయన తెలిపారు. భారత భద్రత ప్రయోజనాలకు భంగకరమైన రీతిలో తమ భూభాగాన్ని వినియోగించుకోవడానికి శ్రీలంక అనుమతించబోదని ప్రధాని మోడీకి దిసనాయకె హామీ ఇచ్చారు. అవసరమైన సమయాల్లో శ్రీలంకకు భారత సహాయం, కొనసాగుతున్న సంఘీభావం ఎంతగానో అభినందనీయం అని కూడా మోడీతో చెప్పానని ఆయన తెలిపారు. ఉభయ దేశాలు సంతకం చేసిన మరొక ముఖ్యమైన ఒప్పందం ఇంధన శక్తి కేంద్రంగా ట్రిన్‌కోమలిని అభివృద్ధిచేయడానికి ఉద్దేశించినది. ప్రధాని మోడీ, అధ్యక్షుడు దిసనాయకె వర్చువల్‌గా సంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టుకు కూడా ప్రారంభోత్సవం చేశారు. 'సంపూర్ సౌర విద్యుత్ ప్రాజెక్టు శ్రీలంక ఇంధన భద్రతకు తోడ్పడుతుంది. బహుళ ఉత్పత్తుల పైప్‌లైన్ నిర్మాణం, ఇంధన శక్తి కేంద్రంగా ట్రిన్‌కోమలి అభివృద్ధి కోసం సంతకం చేసిన ఒప్పందాల వల్ల శ్రీలంక ప్రజలు అందరూ లబ్ధి పొందుతారు' అని మోడీ తెలియజేశారు. రెండు దేశాల మధ్య గ్రిడ్ అనుసంధాన ఒప్పందం వల్ల విద్యుత్ ఎగుమతికి శ్రీలంకకు మార్గాలు ఏర్పడతాయని ఆయన సూచించారు. భారత పొరుగుదేశాలు ప్రథమం విధానంలోను, 'మహాసాగర్' లక్ష్యంలోను శ్రీలంకకు 'ప్రత్యేక స్థానం' ఉందని మోడీ చెప్పారు. 'అధ్యక్షుడు దిసనాయకె భారత పర్యటన దరిమిలా గడచిన నాలుగు మాసాల్లో మా సహకారం గణనీయంగా పురోగమించింది' అన ఆయన తెలిపారు. ప్రధాని మోడీ బ్యాంకాక్ పర్యటన ముగించుకుని శ్రీలంక రాజధాని చేరుకున్న మరునాడు ఆయనకు, దిసనాయకెకు మధ్య చర్చలు జరిగాయి. మోడీ బ్యాంకాక్‌లో బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సదస్సుకు హాజరైన విషయం విదితమే. చర్చలకు ముందు మోడీకి శ్రీలంకరాజధాని నడిబొడ్డున చారిత్రక ఇండిపెండెన్స్ స్క్వేర్‌లో వైభవోపేతంగా స్వాగతం లభించింది. ఒక విదేశీ నేలకు అటువంటి గౌరవం లభించడం ఇదే మొదటిసారి. శ్రీలంక జాతీయ దినోత్సవాల వేదిక అయిన ఇండిపెండెన్స్ స్క్వేర్‌లో ప్రధాని మోడీకి అధ్యక్షుడు దిసనాయకె స్వాగతం పలికారు. 1948లో బ్రిటిష్ పాలన నుంచి ద్వీప దేశానికి లభించిన స్వాతంత్ర్యానికి గుర్తుగా నిర్మించిన ఇండిపెండెన్స్ మెమోరియల్ హాల్ నుంచి ఆ కూడలికి ఆ పేరు వచ్చింది.

## సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

**సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విన్నపం**




**జనం వెలుగు, బాల్కొండ:–** నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ రెడ్డి విన్నవించాడు. జిల్లాకు మంత్రి లేక అభివృద్ధి కార్యక్రమాల్లో కొంతవరకు మేరకు ఇబ్బంది కలుగుతుందని ఆయన తెలిపాడు. జిల్లా ఇన్చార్జి మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు సమర్థవంతంగా తన విధులను నిర్వహిస్తున్నప్పటికీ ఆయనకు తన జిల్లాతో పాటు రాష్ట్రమంతా వ్యవహారాలు ఉండడం వల్ల అత్యధిక సమయాన్ని కేటాయించ లేక పోతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. అదే స్వయంగా నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి సుదర్శన్ రెడ్డి ఉంటే, కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా ఏకతాటిపై నడిపించగలరని అభివృద్ధిలో కూడా జిల్లాని ముందుకు తీసుకుపోగలడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడే..భీంగల్ కు పిసిసి అధ్యక్షుడి రాక

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్**

**జనం వెలుగు, బాల్కొండ:–** శ్రీరామన వమి సందర్భంగా ఆదివారం పిసిసి అధ్యక్షుడు ఎంఎల్సి మహేష్ కుమార్ గౌడ్ బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ మండలం పిప్రి గ్రామంలోని లొద్దిరామన్న ఆలయంలో పూజలు నిర్వహించేందుకు హాజరు కానున్నాడని బాల్కొండ నియోజకవర్గపు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి సునీల్ రెడ్డి తెలి పాడు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడు తండ్రి అంకురార్పణ కార్యక్రమానికి ఆదివారం వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపాడు. పిసిసి అధ్యక్షుడి హెూదాలో తొలిసారిగా వస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆహ్వానం పలకాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలంటే చిన్న చూపేలా

**ఈ నెల 8 న ఇందిరా పార్క్ వద్ద బిసిలకు మద్దతుగా నిరాహారా దీక్ష.**

**బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత**

**జనం వెలుగు, ఆర్మూర్:–** కాంగ్రెసు ప్రభుత్వానికి బిసిలంటే చిన్న చూపేలా అని బిఆర్ఎస్ ఎంఎల్సి కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన ఏర్పాటులో జాప్యమెందుకని ఆమె



నిలదీశారు. బిసిలకు స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించేందుకు అసెంబ్లీ తీర్మానం చేశామని చెప్పుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు పెంచిన రిజర్వేషన్ల అమలు కోసం చిత్తశుద్ధితో ప్రయత్నించడం లేదని ఆమె మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ, కౌన్సిల్ లలో రిజర్వేషన్లను పెంచుతు బిసిల బిల్లు పాసు చేసినప్పటికీ, ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం వద్దకు అఖిల పక్షాన్ని సిఎం రేవంత్ ఎందుకు తీసుకు పోవడం లేదని సిఎం సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్రం వద్దకు అఖిల పక్షాన్ని తీసు కెళ్ళితే బిసి రిజర్వేషన్ల పెంపుపై అఖిల పక్ష పార్టీలన్ని కేంద్రం ఒత్తిడి పెంచుతాయనే భయంతో సిఎం రేవంత్ రెడ్డి వెనుకంజ వేస్తున్నాడని ఆమె ఆరోపించారు. దేశంలో దురాచారాలు అమలవుతున్న తరుణంలో అంటరానితనం నిర్మూలనకోసం మహాత్మా జ్యోతిరావు పూలే ఎంతగానో కృషి చేశాడని ఆమె అన్నారు. సామాజిక వివక్షను ఎదుర్కొంటున్న మహిళలకు సమానత్వం కోసం కృషి చేశాడని తన సతీమణి సావిత్రి బాయికి చదువు నేర్పించి ఆమె ద్వారా ఎందరో మహిళలకు విద్యనందించాడని ఆమె అన్నారు. కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చాక గురుకులాలు దెబ్బ తిన్నాయని ఓవర్సీస్ స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ ల కోసం విద్యార్థులు నా నా తంటాలు పడే పరిస్థితి కాంగ్రెసు పాలనలో విద్యార్థులకు దాపురించిందని ఆమె వివరించారు.